
# 13 పొడవు

1. కింది బొమ్మలు చూడండి. పూలదండను ఎలా కొలుస్తున్నారో చెప్పండి.







- ☆ పూలదండను అందరూ దేనితో కొలిచారు?
- ☆ ఒక్కొక్కరికి ఒక్కొక్క కొలత ఎందుకు వచ్చింది?
- ☆ ముగ్గురిలో ఎవరి మూర పొడవు ఎక్కువ?
- ☆ ముగ్గురిలో ఎవరి మూర పొడవు తక్కువ?
- ☆ ఆటలాడేటప్పుడు మీరు ఉపయోగించే కొలతలు ఏవి?

పై బొమ్మలను పరిశీలింపజేయండి. అప్రమాణ కొలతయైన మూరను అవగాహనపరచండి. కొలతలు వేరుగా ఎందుకు ఉన్నాయో చర్చింపజేయండి.

**2. బొమ్మలను చూడండి. కింది వాటికి జవాబులు చెప్పండి.**













1. టేబులు పొడవును దేనితో కొలుస్తున్నారు?
2. గోళీల మధ్య దూరాన్ని దేనితో కొలుస్తున్నారు?
3. పూలదండను దేనితో కొలుస్తున్నారు?
4. కర్ర బిళ్ల ఆటలో దూరాన్ని ఎలా కొలుస్తున్నారు?
5. దారం పొడవును దేనితో కొలుస్తున్నారు?
6. గది పొడవును ఎలా కొలుస్తున్నారు?



పై బొమ్మలను పరిశీలింపజేయండి. పొడవులను కొలుచుటలో ఏయే అప్రమాణ కొలతలు ఉపయోగించారో చర్చింపజేయండి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

## అభ్యాస కృత్యాలు

**1. కొలవండి - రాయండి.**

| క్ర.సం. | విద్యార్థి పేరు | బెంచి | | |
|---|---|---|---|---|
| | | జానలు | బెత్తలు | కర్ర |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

**2. అంచనా వేయండి - కొలిచి చెప్పండి.**

| క్ర.సం. | వస్తువులు | అంచనా (కర్రలలో) | కర్రతో కొలిచినపుడు |
|---|---|---|---|
| 1. | నల్లబల్ల | | |
| 2. | టేబులు | | |
| 3. | గది పొడవు | | |
| 4. | | | |
| 5. | | | |

© SCERT not to be republished

పై అభ్యాస కృత్యాలను పిల్లలు సొంతంగా చేయడానికి సూచనలు అవగాహనపరచండి.